# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 23-04-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1) రాష్ట్రంలో ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా చేయాలన్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు .**

**2) భగీరథ మహర్షి స్ఫూర్తితో రాష్ట్రంలో జల సంరక్షణను ఉద్యమంగా చేపట్టామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత చెప్పారు.**

**3) ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్న పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**

**4) రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**

=========================

రాష్ట్రంలో ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యు ఎనర్జీ గ్లోబల్ సంస్థ 5 వేల 400 కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మిస్తున్న ఆరున్నర గిగా వాట్ల క్లీన్ ఎనర్జీ ప్లాంట్ కు ఈరోజు ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ--- భవిష్యత్ లో అనకాపల్లి దేశంలోనే నెంబర్ వన్ గా తయారవుతుందని చెపుతూ..

వాయిస్..30.. సెకన్లు

-------------------------

భగీరథ మహర్షి స్ఫూర్తితో రాష్ట్రంలో జల సంరక్షణను ఉద్యమంగా చేపట్టామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి భగీరథ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... భగీరథుని స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం జల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. రాష్ట్రంలో పోలవరం సహా పలు కీలకమైన భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి వేగంగా చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు.

-------------------------

కన్నతల్లిని, జన్మభూమిని మాతృభాషను పాఠం చెప్పిన గురువును మరవరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ……

.. వాయిస్..30.. బైట్

---

కఠోరమైన దీక్షతో దివి నుంచి గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహాత్ముడు శ్రీ భగీరథ మహర్షి అని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. భగీరథ జయంతి సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భగీరథుడి జీవితం నేటి తరానికి మార్గదర్శకం అని, పట్టుదలకు మారుపేరుగా నిలిచిన సగర వంశ దైవం శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

---

సింగపూర్ లో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. మూడో రోజు పర్యటన లో భాగంగా ఈరోజు పోర్టు కార్యకలాపాలలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యాధునిక సాంకేతికతను వినియోగించే నిర్వాహకులలో ఒకటైన Port of Singapore Authority ను రాష్ట్ర మంత్రుల బృందం సందర్శించింది. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద, పూర్తిగా ఆటోమేటెడ్ టెర్మినల్‌గా అవతరించనున్న సింగపూర్‌లోని PSA ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ (TUAS) పోర్ట్ పనితీరును రాష్ట్ర మంత్రులు పరిశీలించారు. పోర్టులో కంటైనర్ల తరలింపుకు డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, రిమోట్ కంట్రోల్ క్రేన్లను ఆపరేటర్లు నియంత్రించడం, స్మార్ట్ వ్యవస్థల ద్వారా షిప్పింగ్, లాజిస్టిక్స్, ప్రభుత్వ సంస్థల మధ్య సమాచారం వేగంగా, డిజిటల్ రూపంలో మార్చడం, రద్దీని తగ్గించడానికి, కంటైనర్ల కదలికలను ముందే పసిగట్టడానికి వాడుతున్న కృత్రిమ మేధ సాంకేతికత, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ 'గ్రీన్ పోర్ట్'గా మార్చడం వంటి అంశాలను మంత్రులకు సింగపూర్ పోర్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు.

---

ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ జపాన్ కు చెందిన పారిశ్రామికవేత్తలకు సూచించారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు జర్మనీ పర్యటనలో ఉన్న మంత్రి – వస్త్ర పరిశ్రమ, సాంకేతిక ఆవిష్కరణలకు దేశంలో ఉన్న అవ కాశాలను వివరిస్తూ ఫ్రాంక్ ఫర్డ్‌లో ఏర్పాటుచేసిన భారత ప్రదర్శన శాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం జర్మనీకి చెందిన సౌరర్, కార్ల్ మేయర్, మ్యాన్ పోర్ట్స్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. వస్త్ర పరిశ్రమకు చెందిన యంత్రాలు, రసాయనాలు, అధునాతన తయారీ రంగాలపై పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు. భారత్–జర్మన్ పారిశ్రామిక, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడమే పర్యటన లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు.

---

రాష్ట్రంలో రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం, కాపుగున్నేరీ గ్రామం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్..వాహన ఫిట్‌నెస్ సెంటర్ ను మంత్రి ఈరోజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ....

.. వాయిస్..30 సెకన్లు

----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 133 వ సంచిక ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. "మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 టోల్ ఫ్రీ నెంబర్‌కు, మై జి.ఓ.వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌కు, నరేంద్రమోదీ యాప్‌కు రేపు సాయంకాలం వరకు పంపవచ్చు.

----------------------------

పౌష్టిక ఆహారంతోనే చిన్నారులు... బాలింతలు..గర్భిణుల ఆరోగ్యం మెరుగవుతుందని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాలెంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన 8వ పోషన్ పక్వాడ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో అందరూ పాల్గొని పౌష్టికాహారం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

----------------------------

స్వీయ జనగణన ఇతివృ త్తంతో ఈ నెల 26న అన్ని జిల్లా కేంద్రాలు, పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో 5కే రన్‌ను నిర్వహించనున్నారు. స్వీయ జనగణనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పురపాలక సంఘం అధికారులతో పాటు వివిధ శాఖలకు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. స్వీయ జనగణన ఇతివృత్తంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో సూచించారు.

----------------------------

తెలంగాణా, నుండి అంతర కర్ణాటక, తమిళనాడు మీదుగా నిన్న ఏర్పడిన ద్రోణి ఈ రోజు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఉత్తర తమిళనాడు దాని పరిసరాలపై ఉన్న ఉపరితల ఆవర్తనం ఈరోజు తమిళనాడు తీర ప్రాంతంపై సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ,యానాంలలో రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారి జీ. లక్ష్మీ వివరిస్తూ...

వాయిస్ ..22 సెకన్లు

======================